

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం | 23 | ఆగస్టు | 2023 | పేజీలు : 7


## బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలి: ఎస్పీ



**సూర్యాపేట ఆగస్టు 22 మనం ప్రతినిధి:** సమగ్ర విచారణ ద్వారా నిందితులకు శిక్షపడేలా చేసి బాధితులకు న్యాయం చూకూరేలా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ అన్నారు మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అధనపు ఎస్పీ నాగేశ్వర్రావుతో కలిసి పోలీస్ శాఖ నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... నమోదు అయ్యే ప్రతి కేసులో పారదర్శకంగా విచారణ చేపట్టి నిందితులకు శిక్షల శాతం మరింత పెంచేందుకు పోలీసులు కషి చేయాలని పేర్కొన్నారు. మిస్సింగ్‌కేసుల పై ప్రత్యేక దృష్టి సారించాలని అందుకు దర్పణ్‌యాప్‌ను వినియోగించుకోవాలని, అలాగే ఇతర జిల్లాలో గుర్తించని డెడ్‌బాడి కేసుల వివరాలను సమీక్షించుకోవాలని అన్నారు. జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో నిత్యం డ్రంకెన్ డ్రైవ్‌లను నిర్వహించి మద్యం సేవించి, వాహనాలను నడిపే వారిపై, దీంతోపాటు బహిరంగా ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై సైతం

# "పేట సెగ్మెంట్" పై.. బిసీల నజర్..!








- ఆ కార్డుతో ఎన్నికల బరిలోకి దిగేందుకు అధికార పార్టీ రెబల్ నేత సమాయత్తం
- లోపాయికారికంగా బిసీ సంఘాల నేతలతో వరుస భేటీలు
- జిల్లా కేంద్రంలో గర్జన సభ నిర్వహనకు వ్యూహాలు
- బీజేపీ.. బహుజన పార్టీలలో నుండి పోటీ చేసేందుకు సమాలోచనలు
- ఇప్పటికే పరోక్షంగా పార్టీలకు అతీతంగా బడుగు, బలహీన వర్గాలను ఏకం చేస్తున్న వైనం
- పేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని ఢీ కొట్టేనా...?

**సూర్యాపేట ఆగస్టు 22 మనం ప్రతినిధి:** రాబోయే సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంలో రాజకీయ సమీకరణాలు రోజురోజుకు కొంతపుంతలు తొక్కుతున్నాయి......ఏ నేత ఏ పార్టీ నుండి బరిలో నిలుస్తాడో తెలియని పరిస్థితి.... అధికార బిఆర్ఎస్ పార్టీనుండి ఇప్పటికే మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి మరోమారు తన స్థానాన్ని నిలబెట్టుకొన మూడవ సారి విజయం సాధించాలని వ్యూహరచనలు చేస్తున్నారు...... అయితే ఈ సెగ్మెంట్‌పై 1952 నుండి 2023 వరకు ఒక్కసారి మాత్రమే బిసి వర్గానికి చెందిన బోమ్మగాని ధర్మబిక్షం కమ్యూనిస్టు యోధుడు ఇక్కడి నుండి ప్రాతినిధ్యం వహించిన విషయం తెలిసిందే...... ఈ నియోజకవర్గంలో కొన్ని సార్లు ఎస్సీ రిజర్వ్‌డ్‌కాగా, అనంతరం జనరల్ స్థానం అయినప్పటికి ఏ ఒక్క బిసి నేతకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు అవకాశం కల్పించలేకపోయింది........ ఈ నేపథ్యంలోనే రాబోయే సార్వత్రిక ఎన్నికలో బిసి ఎజెండాను ముందకు తీసుకోస్తు ఎన్నికల బరిలో నిలిచేందుకు అధికార పార్టీకి సంబంధించిన రెబల్ నేత న డూం బిగించనట్లు సమాచారం.....

వివరాలు3లో...

## అంతరాష్ట్ర ముఠాకు చెక్..

- బంగారం చోరీ చేసిముత్తూట్‌లో పెట్టి..
- ఒక్క నల్లగొండ జిల్లాలోనే 20 చోరీ కేసులు బైపాస్ వెంట ఉన్న ఇండ్లే వారి టార్గెట్..
-రూ.60 లక్షల సొమ్ము రికవరీ -నల్లగొండ పోలీసు టీమ్ కృషి భేష్
--అభినందించిన ఎస్పీ కె.అపూర్వరావు

3 లో



## వందశాతం పోలింగ్ కు అందరూ సహకరించాలి

### - జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి




**భువనగిరి, ఆగస్టు 22 (మనం న్యూస్):** ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగివుండాలని, బాధ్యతగా ఓటు వేయాలని, వంద శాతం పోలింగ్ కు అందరూ సహకరించాలని జిల్లా కలెక్టరు టి.వినయ కృష్ణారెడ్డి కోరారు. మంగళవారం నాడు కలెక్టరేటు సమావేశ మందిరంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి (సిస్టమాటిక్ ఓటర్స్ అండ్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్) స్వీప్ ప్రచార కార్యక్రమాలలో భాగంగా జిల్లా కలెక్టరు అధ్యక్షతన సీనియర్ సిటిజెన్స్,(పిడబ్ల్యుడి) దివ్యాంగులకు అవగాహన సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆయన సీనియర్ సిటిజెన్స్, దివ్యాంగులతో మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటరు అవగాహన, ఓటరు చైతన్యం కార్యక్రమాలకు సంబంధించి స్వీప్ ప్రచార కార్యక్రమాలు జిల్లాలో చేపట్టడం జరిగిందని, గత శుక్రవారం నాడు భువనగిరి, ఆలేరు నియోజక వర్గాలకు సంబంధించి 5 కె రన్ నిర్వహించడం జరిగిందని, అలాగే ఈ రోజు మీతో అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. నిన్న సోమవారం ముసాయిదా ఓటరు జాబితా వెలువరించడం జరిగిందని, అక్టోబరు 19 వరకు ఓటరు నమోదు కార్యక్రమం జరుగుతుందని, ఓటు నమోదు కోసం, మార్పుల కోసం ఫారమ్ 6, 7 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. వచ్చే అక్టోబరు ఒకటవ తేదీ నాటికి 18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలని, ఓటు హక్కు ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అని, ఓటు హక్కు పొందిన ప్రతి ఒక్కరూ పోలింగ్ బూత్ వెల్లి ఓటు వేయడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్కరి బాధ్యత అని, దీనికి ప్రతి ఒక్కరూ తమ సహకారం అందించాలని కోరారు. 80 సంవత్సరములు నిండిన వారికి, దివ్యాంగులకు పోలింగ్ స్టేషన్లలో ప్రత్యేక సౌకర్యాలు కల్పించి ప్రాముఖ్యతను ఇవ్వడం జరుగుతుందని, అయినా కూడా పోలింగ్ స్టేషన్ కు రాలేని 80 సంవత్సరములు నిండిన వారికి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం వారు ఇంటి వద్దనే ఓటు వేసే సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. గతంలో జిల్లాలో 91 శాతం పోలింగ్ నమోదు జరిగిందని, దీనిని ఇంకా ఎక్కువ చేసేందుకు స్వీప్ ప్రచార కార్యక్రమాల ద్వారా అందరితో మమేకం కావడం జరుగుతుందని తెలిపారు. తమ కుటుంబ సభ్యులను, యువతను ఖచ్చితంగా పోలింగ్ రోజున ఓటింగులో పాల్గొనేలా సీనియర్ సిటిజెన్స్ ప్రోత్సహించాలని, అర్బన్ ప్రాంతాలలో..

3లో...

# దైద రవీందర్ ని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించాలని ఏకగ్రీవంగా తీర్మానం

**నకిరేకల్, ఆగస్టు 22,(మనం న్యూస్):** ఈ రోజు నకిరేకల్ నియోజకవర్గ కేంద్రం లో స్థానిక శకుంతల ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ మండల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాబోయే ఎన్నికల్లో నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రజల , కార్యకర్తల అభీష్టం మేరకు ఇవ్వాలని తీర్మానం చేస్తూ,గత 5 సంవత్సరాల నుండి కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ,నిత్యం ప్రజాలకు,పేదలకు , కార్యకర్తలకు ఆర్థిక సహాయం చేస్తూ,పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ,పార్టీని బలోపేతం చేసిన దైద రవీందర్ ని నకిరేకల్ నియోజకవర్గ బాధ్యతలు అప్పగించి , యం.ఎల్.ఏ అభ్యర్థిగా ప్రకటించాలని నకిరేకల్ మండల ముఖ్య నాయకులు ఏకగ్రీవంగా తీర్మానం చేయటం జరిగింది. ఇట్టి తీర్మాన కాపీలను టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరియు ఏఐసిసి ప్రతినిధులకు పంపడం జరుగుతుంది. తీర్మానాలు చేసిన వారిలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నూకల రఘునందన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామా శాఖా అధ్యక్షులు బాదిని సోమయ్య, రంగు వీరయ్య దూలం సోమయ్య , కొల్లు నర్సింహ, చింత పున్నమయ్య, సందినేని వెంకటేశ్వరరావు,సత్యనారాయణ , ఆంజనేయులు,బండ వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సత్యనారాయణ, మన్నే సైదులు,వార్డు మెంబర్లు సుధాకర్, అర్ధ సురేందర్ రెడ్డి , మర్రూరు గ్రామ కాంగ్రెస్ నాయకులు నర్సింగ్ శేఖర్ గౌడ్ , మట్టపల్లి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాచర్ల శేఖర్, కాంగ్రెస్ నాయకులు భూపతి నరేష్ గౌడ్ , వెంకన్న యాదవ్, నరేష్, సతీష్,రాం చంద్రు,మురళి , వెంకన్న,రవి,రవికుమార్ , యాదగిరి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 17 న గద్దర్ అన్న యాదిలో తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం బహిరంగ సభను విజయవంతం చేయండి:డా,కందుల మధు,ఎన్ ఎం శ్రీకాంత్ యాదవ్

**కోదాడ ఆగష్టు 22మనం న్యూస్:** సెప్టెంబర్ 17 న గద్దర్ అన్న యాదిలో తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం భాహిరంగ సభను విజయవంతం చేయాలని ఓయూ జేఏసీ చైర్మన్ కందుల మధు మరియు టీఎస్ యు ప్రెసిడెంట్ ఎన్ ఎం శ్రీకాంత్ యాదవ్ లు అన్నారు.మంగళవారం ఆరు మండలాల ఉద్యమ నాయకులతో స్థానిక మార్కెట్ కమిటీ గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర,తెలంగాణ సరిహద్దు ప్రాంతం అయిన కోదాడ లో ఉద్యమకారులందర్నీ ఒక్కతాటి మీదకు తీసుకువచ్చి ఉద్యమాన్ని ఉధృతం చేసి గద్దర్ అన్న యాదిలో భారీ భాహిరంగ సభను పెట్టి తెలంగాణ ఉద్యమాన్ని బలోపేతం చేయడం మరియు ఈ ప్రాంతానికి చెందిన మీగడ సాయి కుమార్ ఆత్మహత్య కు పాల్పడి అమరవీరుడు అయ్యాడు ఇట్టి తెలంగాణ ఉద్యమకారులను అమరవీరుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ వారి ఆశయసాధనలో నడవాలని పిలుపు నివ్వడం జరిగింది.ఇట్టి సభకు విమలక్క,ఏపూరి సోమన్న మరియు గద్దర్ కుమార్తె వెన్నెల ఇతర కళాకారులు మేధావులు ప్రజాసంఘాల నాయకులు ఉద్యోగ సంఘాలు యువత విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.ఈ సమావేశం లో పోలంపల్లి బాబు,బాలేబోయిన ఉపేందర్,బత్తుల కిట్టు,సైదులు జనసేన నరేష్,చట్టు భాను,మామిడి భాస్కర్,మేకల వీరబాబు,నవీన్,సాయి,విక్రమ్ పాల్గొన్నారు.



# కొండమడుగులో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీపీ



**బీబీనగర్: ఆగష్టు22, (మనం న్యూస్) :** మండలంలోని కొండమడుగు గ్రామంలో కొనసాగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల పనులను ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నిధులతో చేపట్టిన కురుమ సంఘం, గౌడ సంఘం అదనపు గదుల నిర్మాణ పనులు, ముస్లిం స్మశాన వాటిక ప్రహరీ గోడ పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర ఐలయ్య, వార్డు సభ్యులు దేశం శ్రీకాంత్ గౌడ్, కురుమ సంఘం అధ్యక్షుడు మైసయ్య, గౌడ సంఘం అధ్యక్షుడు జంగయ్య, బీఆర్ఎస్ నాయకులు మున్నా, ఆయా సంఘాల నాయకులు, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# దళితులను మోసం చేసిన కేసీఆర్ సర్కార్

**కోదాడ,ఆగష్టు 22 మనం న్యూస్:** దళిత బంధు అంటూ కేసిఆర్ దళితులను మోసం చేశారని బహుజన సమాజ్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షుడు నూకల గోపాలస్వామి యాదవ్ ఆరోపించారు.ప్రభుత్వం దళిత బంధు పథకంలో జరిగిన అవినీతిని కట్టడి చేయలేదు. అర్హులైన వారికి దళిత బంధు పథకం ఇవ్వకుండా కేవలం బిఆర్ఎస్ కార్యకర్తలకు, బిఆర్ఎస్ అభిమానులకు, బిఆర్ఎస్ కు భజన చేసే వారికి మాత్రమే దళిత బంధు ఫలాలు దక్కాయి.నీళ్లు నిధులు నియామకాలపై హామీ ఇచ్చిన కెసిఆర్..అవినీతి,మోసం, కుటుంబ పాలన మాత్రమే అందించాడని వారు మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల బీఎస్పీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య లక్ష్మి భోజనాలు



**అడవిదేవులపల్లి, ఆగస్టు 22, (మనం న్యూస్ ):** మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలు ఆరోగ్య లక్ష్మి భోజనాలు చేసినారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆరోగ్య పరీక్షలకు వచ్చిన గర్భిణీలకుమండల వైద్యాధికారి డాక్టర్ ఉపేందర్ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి ఆరోగ్య సమస్యలపై తగు సూచనలు సలహాలు ఇచ్చినారు.అనంతరంగర్భిణీలకు ఐసిడిఎస్ సిబ్బందిచే ఆరోగ్య లక్ష్మి భోజనాలను అందించినారుఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్ శోభ,రమాదేవి, సుశీల,హెల్పర్ పి మట్టమ్మ మరియు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ పట్టణ చిరంజీవి యువత ఆధ్వర్యంలో చిరంజీవి గారి జన్మదిన వేడుకలు



**కోదాడ,ఆగష్టు 22మనం న్యూస్:** పట్టణంలోని స్థానిక శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల కేంద్రం నందు చిరంజీవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది డాక్టర్ నందిపాటి రాధా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి చిరంజీవి యువత జిల్లా అధ్యక్షులు గుండెపంగు రమేష్ హాజరై మానసిక వికలాంగుల చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు నిర్వహించడం జరిగింది అనంతరం మానసిక వికలాంగులకు బ్రెడ్లు,పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా గుండెపంగు రమేష్ మాట్లాడుతూ యాక్సిడెంట్ సమయాల్లో ఎవరు కూడా రక్తం అందక చనిపోకూడదని గొప్ప సంకల్పంతో చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి కొన్ని లక్షల మందికి ఉచితంగా రక్తం అందిస్తూ.చూపు కోల్పోయిన అభాగ్యుల కొరకు వారు ఈ ప్రపంచాన్ని చూడాలని నేత్రదాన కార్యక్రమాలను,కరోనా సమయంలో ఆక్సిజన్ అందక ఎంతో మంది అభాగ్యులు చనిపోతున్న సమయంలో వారి కొరకు తన సొంత ఖర్చుతోటి ఆక్సిజన్ బ్యాంకులను ఏర్పాటు చేస్తూ,దేశవ్యాప్తంగా ఉన్న తన అభిమానులు కూడా సేవా రంగంలో ముందుకు నడిపిస్తున్నటువంటి,నిశ్శబ్ద ప్రజా సేవకుడు,స్వయంకృషితో ఎదిగిన ఆపద్బాంధవుడు కళా ప్రపూర్ణ పద్మ భూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి మరెన్నో జన్మదినోత్సవాలు జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత జిల్లా ఉపాధ్యక్షులు ఓరుగంటి పాండు,చిరంజీవి యువత జిల్లా నాయకులు కందరబోయిన వేలాద్రి,అబ్బి మల్ల రవి,రజిని,కుడుముల రాంబాబు,చెడపంగు రాజా తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ఆలయాల అభివృద్ధికి కృషి

**– బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత వాకిటి చంద్రశేఖర్ రెడ్డి**

**– మంగళ్ల మైసమ్మ ఆలయానికి రూ. 25వేలు విరాళం**



**బీబీనగర్: ఆగష్టు22, (మనం న్యూస్):** కొండమడుగు గ్రామంలోని ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత వాకిటి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. బోనాల పండుగ సందర్భంగా మంగళ్ల మైసమ్మ ఆలయానికి రంగులు వేసేందుకు తన వంతు సహాయంగా రూ. 25వేలు విరాళం ఆలయ కమిటీ చైర్మన్ గార్లపాటి కృష్ణమూర్తికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు పెంటబోయిన ఎట్టయ్య, నాయకులు యర్కల పెంటయ్య, ఆరుముల్ల జహంగీర్, సుంకరి శ్రీను రెడ్డి, దూసరి మహేష్ గౌడ్, కడెం కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర ముఠాకు చెక్..

**నల్గొండ -ఆగస్టు 22( మనం ప్రతినిధి )** వారంతా అంతరాష్ట్ర ముఠా దొంగలు.. కానీ వారిది విలాసవంతమైన జీవితం.. నిత్యం కారులో తిరగడం.. హైఫై లైఫ్ గడపడం వారి హాబీ.. హైవేల వెంట ఉన్న ఇండ్లే వారి టార్గెట్.. ఓ ఇనుపరాడ్డు.. మూడు అడుగుల కర్ర.. టంగ్ క్లీనర్స్.. చేతికి వేసుకునే గ్లౌసులు.. తలకు పెట్టుకునే టోపి.. ఇవే వారి ఆయుధాలు.. అంతే గంటల వ్యవధిలోనే వారి పని కంప్లీట్ అవుతుంది.. ఏలాంటి ఇల్లైనా సరే.. క్షణాల్లో గుల్ల కావాల్సిందే.. బంగారం, వెండి అభరణాలు.. నగదు.. ఇలా వారికేది అతీతం కాదు. ఇలాంటి కరుడుగట్టిన ముఠాకు నల్లగొండ జిల్లా పోలీసు టీమ్ చెక్ పెట్టింది. ఒక్కటీ కాదు.. రెండు కాదు.. ఒక్క నల్లగొండ జిల్లాలోనే 20కి పైగా ఇండ్లల్లో చోరీ చేశారు. రూ.లక్షల విలువైన సొమ్మును కొల్లగొట్టారు. తీరా నల్లగొండ జిల్లా పోలీసు టీమ్‌కు అడ్డంగా దొరికేశారు.

**జల్సాలకు అలవాటు పడి**

ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా నరసారావుపేట ఎన్‌జీఓ కాలనీకి చెందిన జంగా వెంకట్‌రావు(32), అదే జిల్లా రాజుపాలెం మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన దమ్ము సుధాకర్(29) వృత్తీరీత్యా కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు. కానీ చిన్నతనం నుంచి వీరు జల్సాలకు అలావాటు పడి ఏ పని సరిగ్గా చేసేటోళ్లు కాదు. ఏలాగైనా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో 2011లో నరసరావుపేటలో దొంగతనం చేసి జైలుపాలయ్యారు. బయటికొచ్చాక.. టీ స్టాల్ నడిపినా ప్రయోజనం లేకపోవడంతో మళ్లీ దొంగతనాలు మొదలుపెట్టారు. అయితే పల్నాడులో దొంగతనాలు చేస్తే.. దొరికిపోతామనే ఉద్దేశంతో మిర్యాలగూడకు మకాం మార్చారు. మిర్యాలగూడలోని బైపాస్ వెంట ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని రాత్రివేళలో తమ పనికానిచ్చేవారు.టంగ్ క్లీనర్‌తో టవర్ బోల్ట్ తొలగించి మొదటగా ఎంపిక చేసుకుని ఇండ్లలోకి అర్ధరాత్రి సమయంలో ప్రవేశించి.. కిటికీని ఇనుపరాడ్డు సాయంతో పగులగొడతారు. అనంతరం కర్రకు టంగ్ క్లీనర్ కట్టి దాని సాయంతో కిటికీ టవర్ బోల్ట్‌ను తీసి.. ఆపై ఇంటి లోపలికి ప్రవేశిస్తారు. ఇకపై చేతికి గ్లౌజులు ధరించి బంగారు ఆభరణాలు.. నగదు దొంగలించి పలాయనం చిత్తగిస్తారు. అయితే అలా దొంగలించిన బంగారు ఆభరణాలను నరసరావుపేటలోని ముత్తూట్ ఫైనాన్స్‌లో తాకట్టు పెట్టి వచ్చిన డబ్బుతో క్రికెట్ బెట్టింగ్ పెట్టడం.. జల్సాలు చేయడం వారికి షరా మాములు అయ్యింది. అయితే ఇలా మిర్యాలగూడలో 16కు పైగా ఇండ్లల్లో చోరీలు చేశారు. దీంతో ఇక్కడ నిఘా ఎక్కువకావడంతో వారి మకాం నల్లగొండ కు మార్చారు. నల్లగొండ పట్టణంలోనూ దాదాపు 4 ఇండ్లకి పైగా చోరీలు చేశారు.

**పారిపోతూ పోలీసుల చేతికి చిక్కి ..**

ఇటీవల అలా దొంగతనం చేసిన బంగారు ఆభరణాలను హైదరాబాద్‌లో విక్రయించేందుకు అప్పటికే దొంగిలించిన మారుతి స్విఫ్ట్(ఏపీ 35ఏజీ1711) కారులో వెళుతుండగా, నందిపాడు చౌరస్తా వద్ద పోలీసు తనిఖీలు చేస్తుండగా పట్టుబడ్డారు. నిందితుల నుంచి 83 తులాల బంగారం, 8 తులాల వెండి, మారుతి స్విఫ్ట్(ఏపీ 35ఏజీ1711) కారు, రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ స్వాధీనం చేసుకున్నారు. మొత్తంగా నిందితుల నుంచి రూ.60లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు. ఈ కేసును చేధించిన మిర్యాలగూడ డీఎస్పీ పి.వెంకటగిరి, సీఐలు నర్సింహారావు, జీతేందర్ రెడ్డి, మహా లక్ష్మయ్య, సీసీయెస్, నల్లగొండ, రాఘవేందర్ ఇన్స్పెక్టర్, మిర్యాలగూడ 1 టౌన్ ఎస్ఐలు కృష్ణయ్య, రామ్మూర్తి, శివకుమార్,రాంబాబు, హెడ్ కానిస్టేబుల్స్ విష్ణ వర్ధనగిరి, వెంకటేశ్వర్లు , కానిస్టేబుళ్లు కె.నరేశ్ కుమార్, అక్బర్, రామకృష్ణలను, రవి, వెంకటేశ్వర్లు, హెూం గార్డ్స్ సోమ్లా నాయక్, సైదా నాయక్, దయాకర్ లను నల్లగొండ ఎస్పీ కె.అపూర్వరావు అభినందించారు.

**లిఅంతరాష్ట్ర ముఠాలకు చెల్లుచీటి .. కె.అపూర్వరావు, నల్లగొండ ఎస్పీ**

నల్లగొండ జిల్లాలో శాంతిభద్రతలే పరమాధిగా పనిచేస్తున్నాం. ఏలాంటి నేరప్రవృత్తి కలిగిన వారినైనా వదిలిపెట్టబోము. అంతరాష్ట్ర దొంగతనాల ముఠాపై స్పెషల్ ఫోకస్ పెట్టాం. జిల్లా పరిధిలోని ఏలాంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వబోము. కేసులను చేధించడంలో జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ ముందుంది.

## “పేట సెగ్మెంట్” పై... బిసిల నజర్.....!

(మొదటిపేజీ తరువాయి)

ఇప్పటికే నియోజకవర్గంలో లోపాయికారికంగా, పార్టీలకు అతీతంగా బిసి సంఘాల నేతలతో వరుస బేటీలు జరుపుతున్నట్లు తెలుస్తుంది..... అంతే కాకుండా సూర్యాపేట పట్టణంతో పాటు సెగ్మెంట్‌లోని చివ్వెంల, పెన్‌పహాడ్, ఆత్మకూర్ఎస్, సూర్యాపేట మండలాలకు సంబంధించిన ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులతో సమాలోచనలు జరుపుతున్నట్లు ఆయనవర్గీయులు చెబుతున్నారు..... కొందరు బిసి నేతలు సెగ్మెంట్‌లో 50 శాతం కంటే ఎక్కువగా ఉన్న తమకు ప్రాతినిథ్యం దక్కాలనే నినాదంతో త్వరలో జిల్లా కేంద్రంలో బిసి గర్జన పేరుతో భారీ బహిరంగా సభకు వ్యూహరచనలు చేస్తున్నట్లు తెలుస్తుంది..... దీనిలో భాగంగా బిసి సంఘం రాష్ట్ర నాయకుడు ఎర్ర సత్యనారాయణ, డాక్టర్ రామ్మూర్తి యాదవ్, ఇతర బిసి సంఘాల నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు........ ఎలాగైనా బిసి గర్జన పెద్ద ఎత్తున జన సమీకరణతో విజయవంతం చేయాలని ఆ సంఘం నేతలు ఉవ్విళ్లు ఊరుతున్నారు...... ఈ బహిరంగ సభ వేదికగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఆ నాయకుడు తాను ఏ పార్టీ నుండి పోటీ చేసే విషయాన్ని స్పష్టం చేయనున్నట్లు తెలుస్తుంది....... ఇదిలా ఉండగా అధికార బిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులను డీ కొని ఆ బిసి రెబల్ నేత..... నిలబడగలుగుతాడా అనే సందేహాలు వినిపిస్తున్నాయి...... కానీ ఆ నేత మాత్రం బిసి నినాదంతో పాటు ఎస్సీ, ఎస్టీనేతలు, కలిసోచ్చే ప్రజా సంఘాలతో ముందుకెళతానని ధీమా వ్యక్తం చేస్తున్నారు....... ఏదిఏమైనా ఈ సారి ఎలాగైనా బిసి నినాదంతో బరిలో నిలిచి విజయ కేతనం ఎగురవేయాలని ఆశాబావంతో ఆ నేత ఉన్నట్లు తెలుస్తుంది...

## వందశాతం పోలింగ్ కు అందరూ సహకరించాలి



(మొదటిపేజీ తరువాయి)

కృషి చేసి ఓటింగ్ వంద శాతం అయ్యేలా చూడాలని, తమ కుటుంబంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి వుండి ఓటు వేసేలా చూడాలని, అందరం కలిస్తేనే, ఇళ్లిల్లూ ప్రచారం చేస్తేనే అన్ని ప్రాంతాలలో పోలింగ్ శాతం పెరుగుతుందని, అందరూ తమ బాధ్యతగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైటెర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు మోహన్ రెడ్డి, జిల్లా సీనియర్ సిటిజెన్ అధ్యక్షులు శెట్టి బాలయ్య, జిల్లా సీనియర్ సిటిజెన్ వెల్ఫేర్ అధ్యక్షులు శంకరరెడ్డి, జిల్లా సీనియర్ సిటిజెన్ అసోసియేట్ ప్రెసిడెంట్ బాలేశ్వర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఎన్నికల నిర్వహణ, పౌరుల బాధ్యతలు, ఓటు విలువ, ఓటు ఆవశ్యకత గురించి వివరించారు. ప్రజలకు సేవ చేసే వారినే ఎన్నుకోవాలని, ప్రజాస్వామ్య బద్ధంగా పౌరునికి సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా వినియోగించుకోవాలని, ప్రజలకు సేవలందించే సేవాతత్పరులనే ఎన్నుకోవాలని, వచ్చే అక్టోబరు 19 వరకు ఉన్న ఓటరు సవరణ కార్యక్రమాల ద్వారా ఓటు హక్కులు పొందాలని అన్నారు. కార్యక్రమం అనంతరం సీనియర్ సిటిజన్స్ మంచి కంటి వెంకటేశం, శెట్టి బాలయ్య, మల్లేశం, నర్సింహారావు, శంకర్ రెడ్డి, సత్యనారాయణ, కిష్టయ్యలను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టరు ఎ.భాస్కరరావు, భువనగిరి ఆర్.డి.ఓ. అమరేందర్, స్వీప్ కార్యక్రమాల నోడల్ అధికారి, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, తహశీల్దారు అంజిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు

## కళాశాలలో విద్యార్థుల నమోదు పెంచేందుకు అధ్యాపకుల కృషి చేయాలి



**నడిగూడెం, ఆగస్టు22(మనం న్యూస్):** కళాశాలలో విద్యార్దుల నమోదు పెంచేందుకు అధ్యాపకలు కృషి చేయాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి జానపటి కృష్ణయ్య కోరారు. మంగళవారం నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్బంగా అధ్యాపకులతో మాట్లాడుతూ కళాశాలలో విద్యార్దుల నమోదు శాతం పెంపొందించేందుకు అధ్యాపకుల ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని అదేవిధంగా విద్యార్దులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలన్నారు. సాధారణ విద్యుతో పాటు విద్యార్దులకు పలు పోటీ పరీక్షలకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. అధ్యాపకులు వృత్తి పట్ల నిబద్దత అంకితభావంతో పనిచేసే ప్రభుత్వ కళాశాలలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రణాళికలు సిద్దం చేసుకోవాలన్నారు. ఈసమావేశంలో ఇంఛార్జి ప్రిన్సిపల్ పిచ్చిరెడ్డి, అధ్యాపకులు శ్రీధర్ కృష్ణ, మహేశ్వర్, వీరన్న, ఈశ్వర్, శ్రీనివాస్, ఉపేందర్, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, మధర్, రజిత, సుజాత పాల్గొన్నారు.

## బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలి: ఎస్పీ

(మొదటిపేజీ తరువాయి)

చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. న్యూసెన్స్ చేసేవారిపై పెట్టి కేసులు నమోదుచేయాలని, మైనర్లు వాహానాలు నడపరాదని, అలా నడిపిన వారు, వాహానం ఇచ్చిన వారిపై చట్టప్రకారం శిక్షించాలని, సిసి కెమెరాలను మరింత పెంచేందుకు చోరువ చూపాలని, ప్రజలకు వాటిపై అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థుల దృవ పత్రాల పరిశీలనలో బాగా పని చేసిన పోలీస్ సిబ్బందికి నగదు రివార్డ్‌ను అందజేశారు. దీంతోపాటు పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అధికారులను అడిగి తెలసుకున్నారు. డీఎస్పీలు నాగభూషణం, రవి, ప్రకాశ్, సిఐలురాజేష్, మహేష్, రాజశేఖర్, ఆశోక్‌రెడ్డి, శివశంకర్, రాఘవులు, రామలింగారెడ్డి, రామకృష్ణ, రాము, ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## మంత్రిని, ఎమ్మెల్యేను కలిసిన బిఆర్ఎస్ నాయకుడు

**తిరుమలగిరి ఆగస్టు 22 మనం న్యూస్:** జిల్లాను అభివృద్ధి మార్గంలో నడిపిన మంత్రి జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి అభివృద్ధికి కృషి చేసిన ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కూమార్‌కు ముఖ్యమంత్రి కేసిఆర్ బిఆర్ఎస్ పార్టీ నుండి మూడవ సారి టికెట్‌ను కేటాయించడంపై పార్టీ శ్రేణులు మంగళవారం హైదారాబాద్‌లో ఆ పార్టీనాయకులు పుష్పగుచ్చం అందించి శుభకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో ఆ పార్టీ నాయకులు సంకినేపల్లి రఘునందన్‌రెడ్డి,



తిరుమని యాదగిరి, తదితరులు పాల్గోన్నారు.

## రక్త హీనత నిర్ములనపై విద్యార్థులకు అవగాహన



**పెన్‌పహాడ్ ఆగస్టు 22 మనం న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో హైదారాబాద్‌లోని సైఫాబాద్‌కు చెందిన సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థులు మంగళవారం రక్త హీనత నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ హీనతకు ముఖ్య కారణాలు, దాని ప్రభావాలు, సాధారణ ఆహారపు అలవాట్లద్వారా రక్తహీనత గుర్తించే విషయాల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకన్న, విద్యార్థులు సృజన, శిల్ప, శ్రీవణితవిక, సుమేథ, గౌతమి, అలేఖ్య, శ్రీవాణి, అనురాధ తదితరులు పాల్గోన్నారు.

# బీజేపీ విజయానికి కృషి చేయాలి

## -ఘూజియాబాద్ ఎమ్మెల్యే అతుల్ గార్గే



అడవిదేవులపల్లి, ఆగష్టు 22, (మనం న్యూస్ ): వచ్చే ఎన్నికల్లో విజయం సాధించేలా కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ ఘూజియాబాద్ (ఉత్తరప్రదేశ్) ఎమ్మెల్యే అతుల్ గార్గే అన్నారు.మంగళవారం ఆయన మిర్యాలగూడ ప్రవాస్ యోజన కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా స్థానిక అడవిదేవులపల్లి మండల కేంద్రం లోని స్థానిక వాసవి కల్యాణ మండపం హాల్ నందు బీజేపీ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించినారు .ఈ సందర్భంగా బీజేపీ పార్టీ కార్యకర్తలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయం కోసం అహర్నిశలు శ్రమించా లని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసినారు.బీజేపీ విజయం సాధించేలా గ్రామాల్లో ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. అధికార పార్టీ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని కోరినారు . తెలంగాణా రాష్ట్రంలో బీజేపీకి పూర్తి అనుకూల వాతావరణం ఉందని, ప్రజలు పార్టీని ఆదరిస్తున్నారని కాబట్టి పార్టీ లీడర్లు కూడా వారి ఆశలకు అనుగుణంగా పని చేసి కార్యకర్తలను ఉత్సాహపరచాలని సూచించారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరినారు . పేద ప్రజల సంక్షేమం కోసం ప్రధాని మోడీ అనేక పథకాలను ప్రవేశపెట్టినారని తెలిపారు.ఈ కార్యక్రమములో నల్గొండ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు సీత రామ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీ నివాసరావు, అసెంబ్లీ కన్వీనర్ రతన్ సింగ్,అడవిదేవులపల్లి మండల పార్టీ అధ్యక్షులు పెద్దింటి కొండలు,ఉపాధ్యక్షులు రవీందర్, కిసాన్ మోర్చా అధ్యక్షులు నాగేశ్వరావు, మోర్చా అధ్యక్షులు సైదులు,మోర్చా అసెంబ్లీ కనివినర్ శ్రీను నాయక్, . మోర్చా మండల ప్రెసిడెంట్ మంగత నాయక్,బీజేవైఎం డిస్ట్రిక్ట్ మెంబెర్ శక్తి, కేంద్ర ఇంచార్జి కన్నెలాల్,వెంపటి మధు,విందల సంబమూర్తి ,మండల శంకర్ పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ డ్యాం స్పిల్వే పనులు పరిశీలన..



నాగార్జునసాగర్ ఆగస్ట్22 మనం న్యూస్: నాగార్జునసాగర్ డ్యామ్ చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్ మంగళవారం నాగార్జునసాగర్ డ్యాం లో జరుగుతున్న స్పిల్ వే పనులను పరిశీలించారు.స్పిల్ వే పనులలో రూపకల్పన, అదేవిధంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రస్ట్ గేట్లనుండి నీటి విడుదల ద్వారా ఏర్పడిన సుమారు 10 అడుగుల లోతుగా ఉన్న గుంతలను పూడ్చటానికి ఏ విధమైన పద్దతులను పాటించారు,రాబోయే వరద ఉధృతికి ఈ గుంతలకు వేసిన కాంక్రీట్ చెదిరిపోకుండా ఉండడానికి పాటించవలసిన చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా సి ఈ అజయ్ కుమార్ మాట్లాడుతూ స్పిల్ వే పనులలో మూలాలను వెతుకుతూ పనులు జాగ్రత్తగా చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని,రేపు రాబోయే వరద ఉధృతికి తాత్కాలిక ఉపశమనంగా కాకుండా ప్రాజెక్టు స్పిల్ వే పనులేవి పూర్తిస్థాయిలో 1వ గేటు నుంచి 26వ గేటు వరకు ఏ చిన్న పొరపాటు జరగకుండా ప్రతి గేటుకు ఉన్న ప్రతి చిన్న డ్యామేజీని పూర్తి చేయాలని అన్నారు. అయితే ఈ పనులు పూర్తి చేయటానికి ఎంత కాలం పట్టవచ్చునేది ప్రశ్నార్థకం. ఈ తనిఖీలో డ్యాం సీఈ తో పాటు డామ్ ఎస్ ఈ నాగేశ్వరరావు, డీఎస్ ఈ , మధుసూదన్, డి ఈ పరమేష్, జే ఇ కృష్ణయ్య , ఎన్ టి పి ఏ సతీష్, డామ్ సిబ్బంది ఉన్నారు

## పలువురు మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



కోదాడ, ఆగష్టు 22 మనం న్యూస్: నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ని తెలంగాణ బీఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ ప్రకటించిన సందర్భంగా మంగళవారం హైదరాబాదులో రాష్ట్ర ఆర్థిక శాఖ మాత్యులు తన్నీరు హరీష్ రావుని, విద్యుత్ శాఖామాత్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించిన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్.

## సీఎం కేసీఆర్ ను కలిసిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



చిట్యాల, ఆగస్ట్ 22(మనం న్యూస్ ): వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నకిరేకల్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించిన సిఎం కేసీఆర్ ని ప్రగతి భవన్ లో నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య కలిసి ధన్యవాదాలు తెలిపారు, తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, పార్టీ ప్రతిష్టను కాపాడేలా నకిరేకల్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో, సిఎం కేసీఆర్ ఆశీస్సులతో గులాబీ జెండా ఎగురవేస్తామని ఆయన పేర్కొన్నారు.

## అర్హులైన చేనేత కార్మికులకు జియో ట్యాగ్ ఇవ్వాలి...

### -చేనేత పరిరక్షణ సేవా సమితి



చండూర్ -ఆగష్టు 22 (మనం న్యూస్ ) :చండూరులోని అర్హులైన చేనేత కార్మికులందరికీ జియో ట్యాగ్ నెంబర్లు కేటాయించాలని చేనేత పరిరక్షణ సేవా సమితి అధ్యక్షుడు రాపోల్ ప్రభాకర్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. మంగళవారం జరిగిన ఆ సమితి కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. చండూరులో కొందరు కార్మికులు మగ్గాలు కలిగి ఉన్నప్పటికీ జియో ట్యాగ్ నెంబర్ లేక ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. అలాగే టై అండ్ డై చేస్తున్న కార్మికులకు కూడా జియో ట్యాగ్ కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఏలె శ్రీనివాస్, రాపోలు వెంకటేశం, సంగెపు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శులు కర్నాటి శ్రీనివాసులు, చెరిపల్లి కృష్ణ, సహాయ కార్యదర్శులు వర్కాల విజయ్ కుమార్, రావిరాల అశోక్, చెరిపల్లి నరేష్, కోశాధికారి కర్నాటి యాదయ్య, అధికార ప్రతినిధి రాపోలు జగదీశ్వర్, ముఖ్య సలహాదారు చెరుపల్లి వెంకటేశం, హైదరాబాద్ ఇన్చార్జి చిలుకూరి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## షీ టీమ్స్, సైబర్ నేరాల పై అవగాహన సదస్సు

### - సైబర్ నేరాల పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం షి టీమ్ ఇంచార్జ్ సిఐ గోపి



నల్గొండ ఆగష్టు 22( మనం ప్రతినిధి ): జిల్లా యస్.పి గారి ఆదేశానుసారం నల్లగొండ పట్టణంలోని పానగల్ పాఠశాల, మిర్యాలగూడ లోని కాకతీయ పాఠశాల నందు దాదాపు 350 విద్యార్థినులకు ఏర్పాటు చేసిన షీ టీమ్స్, సైబర్ నేరాల పైన అవగాహన కార్యక్రమంలో సిఐ గోపి గారు మాట్లాడుతూ షీ టీమ్స్ మహిళల భద్రత రక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్నాయని అన్నారు.సైబర్ నేరాల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళ రక్షణ కొరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. విద్యార్థులు తెలిసి తెలియని వయసులో చెడు వ్యసనాల బారిన పడకుండా జాగ్రత్త ఉండాలని సూచించారు. అనంతరం సెల్ ఫోన్ ప్రభావంతో పక్కదారి పడుతున్న యువత, సెల్ ఫోన్ వలన కలిగే అనర్థాల గురించి,డైల్ 100, కుల వివక్ష అంటరాని తనం, బాల్యవివాహాలు, భ్రూణ హత్యలు, బాలల హక్కులు తదితర అంశాలపై విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో షి టీం ఇంఛార్జి సిఐ గోపి షి టీమ్ యస్.ఐ విజయ లక్ష్మి,భరోసా కో ఆర్డనేటర్ నళిని, పోలీస్ కళాబృందం విద్యార్థిని విద్యార్థినిలు పాల్గొన్నారు.

## కల్వర్టు పనులు పరిశీలిస్తున్న ఎంపీటీసీ పోలగోని విజయలక్ష్మి సైదులు గౌడ్



మునుగోడు ఆగష్టు 22(మనం న్యూస్).మండల పరిధిలోని ఇప్పర్తి గ్రామంలో కల్వర్టు పనులను ఊకొండి ఎంపిటిసి పొలగోని విజయలక్ష్మి సైదులు గౌడ్ కల్వర్టు పనులను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నిధుల నుండి 5 లక్షల రూపాయలతో చేపట్టిన కల్వర్టు పనులను పూర్తి చేయడం జరిగింది కల్వర్ట్ పనులు పూర్తి అయిన సందర్భంగా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## నూతన తహశీల్దర్ ఎం నరేందర్ ను సన్మానించిన మాధగోని నరేందర్ గౌడ్



మునుగోడు ఆగష్టు 22(మనం న్యూస్): మండల కేంద్రంలోని తహశీల్దర్ కార్యాలయంలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎం నరేందర్ ను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధగోని నరేందర్ గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నేరటి మల్లేష్ యాదవ్ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు బొల్గూరి రవి కే శ్రీను తదితరు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జా

**- వ్యక్తి చివరి మజిలీ కూడా ప్రశాంతం గా జరిగే పరిస్థితి లేదు**



**త్రిపురారం,ఆగస్టు 22 మనం న్యూస్:** త్రిపురారం మండలం కంప సాగర్ గ్రామంలో శవాన్ని పెట్టుకొని గ్రామస్తులు ధర్నా చేశారు. ఈ ఘటన. నల్గొండ జిల్లా త్రిపురారం మండలం కంపాసాగర్ గ్రామపంచయతీ పరిధిలోని. కోమటి గూడెం లో చోటు చేసుకుంది.పూర్తి వివరాల్లోకి వెళితే కోమటి గూడెం కు చెందిన హనుమంతు నారాయణ(60) అనారోగ్యం తో నేడు మృతి చెందడంతో బంధువులు అతని మృత దేహాన్ని ఖననం చేయడం కోసం ఏర్పాట్లు చేయడం తో గత 30 ఏళ్లుగా గ్రామం లో సర్వే నంబర్ 275లో ఉన్న ప్రభుత్వ భూమి లో చేస్తూ వచ్చే వారు.అయితే దాన్ని దుగ్గే పల్లి కి చెందిన పరిక శ్రీను అనే వ్యక్తి అక్కడ కొంత భూమి కొనుగోలు చేసి దాని చుట్టుపక్కల ఉన్న స్మశానవాటిక స్థలం కూడా కబ్జా చేసి గత తహసీల్దార్ అండ దండలతో సాగు చేస్తూ నేడు ఆ మృత దేహాన్ని ఖననం చేయకుండా అడ్డుపడ్డారు. దీని తో విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని వివాదం లేకుండా చేయడం తో. మృతుని బంధువులు త్రిపురారం పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు.మృత దేహాన్ని అక్కడే ఖననం చేయాలని కాసేపు ఆందోళన చేయడం తో రెవెన్యూ అధికారులు అక్కడికి వచ్చి మృత దేహంకు దహన సంస్కారా లు చేయడానికి ఏర్పాట్లు చేస్తామని బంధు వులను కోరడం తో వివాదం సద్దుమణిగింది . ఈ సంఘటనలో త్రిపురారం ఏ ఎస్సై రామయ్య, రెవిన్యూ ఆర్ ఐ ఝాన్సి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. ఇప్పటికైనా తమ గ్రామానికి స్మశానవాటికను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. కంపాసాగర్ లో ఏర్పాటు చేసిన వై కుంఠధామం కోమటి గూడెం కు చాలా దూరం కావడంతో ఈ సమస్య ఉత్పన్నం అవుతుంది అని గ్రామస్తులు అంటున్నారు.

## నకిరేకల్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రచారం షురూ..



**చిట్యాల, ఆగస్ట్ 22(మనం న్యూస్ ):** ఎమ్మెల్యే చిరుమర్తికి బ్రహ్మరథం పట్టిన చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామస్తులు.కేసీఆర్ సంక్షేమ పథకాలను వివరిస్తూ, ఇంటింటికి తిరుగుతూ ప్రచారం.రూ. 116.00 లక్షలతో నేషనల్ హైవే నుండి వనిపాకల వయా వట్టిమర్తి బిటి మరమత్తు పనులకు శంకుస్థాపన.రూ. 20 లక్షలతో హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన.రూ. 15 లక్షల సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన.రూ. 6 లక్షలతో నిర్మించిన బస్ షెల్టర్ ప్రారంభోత్సవం. గ్రామస్తులతో ఆత్మీయ సమావేశం, కేసీఆర్ గారి సంక్షేమ పథకాలు, బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై సుదీర్ఘమైన చర్చ. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, ఎంపీపీ కొలను సునీత, బి ఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం అభినందనీయం: సర్పంచ్ అఖిల.



**చింతపల్లి, ఆగస్టు 22(మనం న్యూస్):** సీఎం కేసీఆర్ సోమవారం ప్రగతి భవన్ లో దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా రమా రవీంద్ర కుమార్ పేరును ప్రకటించడం అభినందనీయమని మదనాపురం గ్రామ సర్పంచ్ ఉడుత అఖిల పేర్కొన్నారు. మంగళవారం చింతపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం పెద్దపేట వేస్తుందన్నారు. ప్రజలందరికీ పూర్తిస్థాయిలో మౌలిక వసతి సౌకర్యాలు కల్పనకు ఎమ్మెల్యే రామవత్ రవీంద్ర కుమార్ కృషి అమోఘం అన్నారు. మదనాపురం గ్రామంలో పూర్తిస్థాయిలో సిసి రహదారులు, మురికి కాల్వల నిర్మాణం, ఇంటింటికి మిషన్ భగీరథ పథకం ద్వారా సురక్షిత జలాలు, కళ్యాణి లక్ష్మి షాదీ ముబారక్, సంక్షేమ పథకాలు అందించడంలో ఎమ్మెల్యే కృషి చేయడం సంతోషదాయకం అన్నారు. రానున్న ఎన్నికల్లో దేవరకొండ ఖిల్లపై గులాబీ జెండా ఎగరవేయుటకు ప్రజలందరూ సహకరించాలన్నారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసిన దేవరకొండ శాసన సభ్యులు రవీంద్ర కుమార్



**చింతపల్లి, ఆగస్టు 22(మనం న్యూస్):** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో దేవరకొండ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని ప్రగతి భవన్ లో దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ మంగళవారం కలిసి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, పార్టీ ప్రతిష్టను కాపాడేలా దేవరకొండ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో, సిఎం కేసీఆర్ గారి ఆశీస్సులతో గులాబీ జెండా ఎగురవేస్తామని ఆయన తెలిపారు.

# గద్దర్ కు కళాకారుల నివాళి



**చింతపల్లి ఆగస్టు 22(మనం న్యూస్):** చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్ (మాల్) ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్లో పి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ కళాకారుడు గద్దర్ కు కళాకారులందరూ మంగళవారం ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విద్యావంతుల వేదిక అధ్యక్షులు అంబటి నాగయ్య హాజరై మాట్లాడారు. గద్దర్ తుది శ్వాస వరకు ప్రజల కోసం ప్రజల పాటగా బతికాడన్నారు. ఆయనపై తూటాలు కాల్చినవారు నివాళు లర్పించడం విడ్డూరంగా ఉందన్నారు .ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ గోషి ఆయన గొంగడి కాళీ గజ్జలతో కవాతు చేస్తూ ఆయన ఆశయాలను కొనసాగించవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ లిచల్లం పాండురంగారావులి తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు పులిబిడ్డ శ్రీనివాస్ జంగయ్య అబ్బయ్య శ్రీనివాస్ అరుణ రాజేష్ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కాటమయ్య దేవాలయానికి విరాళం అందజేసిన సారగండ్ల నరేష్



**ఆత్మకూర్(ఎం), ఆగస్టు 22 (మనం న్యూస్):** పల్లెపాడు గ్రామంలోని గీతకార్మికులు నిర్మించే కాటమయ్య దేవాలయానికి సారగండ్ల నరేష్ తండ్రి చలమయ్య 40 వేల రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా విరాళం అందజేసిన నరేష్ కి గీతకార్మికులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలువల జహంగీర్, సారగండ్ల వెంకటేష్, వీర స్వామి, బాలనర్సయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ వాసుల ఆరోగ్య పరిస్థితినపై ప్రత్యేకమైన క్యాంపు



**చిట్యాల, ఆగస్ట్ 22(మనం న్యూస్):** చిట్యాల మున్సిపాలిటీ లోని 10వ వార్డ్ లో ప్రస్తుత వాతావరణం దృష్టిలో పెట్టుకొని అందరి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని తెలుసుకోవడం కోసం వార్డ్ కౌన్సిలర్ సిలివేరు మౌనిక శేఖర్ ఆధ్వర్యంలో డా"కిరణ్ కుమార్ సహకారం తో కాలనీ వాసుల ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేకమైన క్యాంపు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, పరీక్షలతో పాటు వృద్ధులకి బీపీ, షుగర్ మరియు గుండె సంభందించినటువంటి తాత్కాలిక పరీక్షలు నిర్వహించి వాటికి సంబంధించిన మందులను ఇవ్వడం జరిగింది. ఈ క్యాంపు కార్యక్రమంలో గ్రంధాలయం చైర్మన్ దాసరి నర్సింహ, గండమల్ల శంకర్, మొహమ్మద్ యాసిన్, బెల్లం క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

## నిరవధిక సమ్మెలో రెండవ ఏఎన్ఎంలు

**- న్యాయం చేయాలని మిర్యాలగూడ డిప్యూటీ డీఎంహెచ్వో కి వినతిపత్రం అందజేత**



**నిడమనూరు- ఆగస్టు 22 ( మనం న్యూస్ ) :** నిడమనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత 16 సంవత్సరాలుగా రెండవ ఏఎన్ఎంలు విధులు నిర్వహించుచున్నారు . కానీ గత వారం రోజులుగా నిరవధిక సమ్మెలో పాల్గొంటూ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగం నోటిఫికేషన్ రద్దుచేసి మమ్మల్ని రెగ్యులర్ చేయాలని ప్రభుత్వానికి నిరసన రూపంలో తెలియజేయుచున్నాము కానీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రావడం లేదు. కానీ మా యొక్క విధులను వేరొకరితో చేయించుచున్నారు దానివలన మా యొక్క బాధలు ప్రభుత్వ దృష్టికి సరైన సమయంలో చేరడం లేదు కావున మా యొక్క విధులను వేరొకరితో చేయించకుండా మాకు సరైన న్యాయం జరిగే వరకూ మాకు సహకరించగలరని డిప్యూటీ డిఎంహెచ్ఓ కి విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెండవ ఏఎం లు మంజుల, సుమలత, మమత, పద్మ ,సుచిత్ర ,రోజా, స్వప్న, సరిత, అనురాధ పాల్గొన్నారు.

# తెలంగాణలో అధికారం బీజేపీ దే

## – రాష్ట్ర ప్రవాస్ యోజన ప్రోగ్రాం ఇంఛార్జ్, ఎమ్మెల్సీ నిలయ్ నాయక్



**హుజూర్‌నగర్,ఆగస్టు22, మనంన్యూస్:** 2023ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారం చేపడుతుంది కేంద్రంలో మళ్ళీ మోడీ నేతృత్వంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని మహారాష్ట్ర ఎమ్మెల్సీ, ప్రవాస్ యోజన కార్యక్రమ రాష్ట్ర ఇంఛార్జ్ నిలయ్ నాయక్ అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం బీజేపీ ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా ముఖ్యనాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో నిలయ్‌నాయక్ హజరై మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి పథకాలు, వివిధ అభివృద్ధి పనులకు కేటాయిస్తున్న నిధులను వివరించారు. దేశభక్తి ఉన్న ప్రతిఒక్కరూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని అవినీతి, కుటుంబపాలన నుండి దేశాన్ని, తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే బీజేపీని గెలిపించాలన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు డా. గట్టు శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డిలు మాట్లాడుతూ.... హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చేసిన అభివృద్ధి ఏమి లేదని ప్రభుత్వ భూములను దోచుకుంటూ అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందించకుండా బీఆర్ఎస్ కుటుంబసభ్యులకే కేటాయిస్తున్నారన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి పిలుపుమేరకు 23న డబల్‌బెడ్‌రూం ఇండ్లు పంచాలని కోరుతూ ఎమ్మెల్యేల ఇంటిని ముట్టడించే కార్యక్రమం చేపటనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వేముల శేఖర్‌రెడ్డి, పత్తిపాటి విజయ్, అంబళ్ళ నరేష్, అబ్బాస్, బాలాజీ నాయక్, కుందురూ కోటిరెడ్డి, ముసుకుల చంద్రారెడ్డి, చింతలపూడి ఉమ, ఇంటి రవి, పాల్గొన్నారు.

# రాష్ట్రంలో నిశ్శబ్ధ విప్లవం నడుస్తుంది: ఎంపి ఉత్తమ్



**సూర్యాపేట టౌన్ ఆగస్టు 22 మనం న్యూస్:** రాష్ట్రంలో నిశ్శబ్ధ విప్లవం నడుస్తుందని, అది ఒక్కసారిగా ఉవ్వెత్తున ఎగిసిపడి, ప్రజలు తిరుగబడే రోజులు దగ్గరపడ్డాయని నల్లగొండ పార్లమెంట్ సభ్యులు, మాజీ పిసిసి అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చుతున్నారని, బిఆర్ఎస్‌పార్టీ నాయకులు దోపిడికి అలవాటు పడి సాధారణ ప్రజలను హింసిస్తున్నారని విమర్శించారు. కోదాడ, హుజుర్‌నగర్ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు వికృత చేష్టలకు ఆ ప్రాంతాల ప్రజలు విసిగిపోయారని, రాబోయే ఎన్నికల్లో వాళ్లను ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారని, ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12స్థానాలను తమ పార్టీనే గెలుస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, వాగ్ధానాలను తుంగలో తొక్కారని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి, నాయకులు చకిలం రాజేశ్వర్రావు, కక్కిరేణి శ్రీనివాస్, వేములకొండ పద్మ, పాల్గొన్నారు.

## బెల్ట్‌షాపులను నియంత్రించాలని ఎక్సైజ్ సీఐకు వినతి



**హుజూర్‌నగర్,ఆగస్టు22,మనంన్యూస్:** హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో బెల్ట్‌షాపులను నియంత్రించాలని కోరుతూ మంగళవారం బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇంఛార్జ్ రాపోలు నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ సీఐ నాగార్జున్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులను ఏర్పాటు చేసి అర్ధరాత్రి సమయాల్లో కూడా మధ్యం అమ్మడం వలన యువత మధ్యానికి బానిస అయి వారి భవిష్యత్తును నష్టపోతున్నారన్నారు. మధ్యం, గంజాయి, డ్రగ్ మాఫియా పల్లెలో విస్తరించి వాటికి బానిసలై వారి ఆరోగ్యాలు పాడుచేసుకుంటున్నారని, తక్షణమే పోలీసు శాఖ, ఎక్సైజ్ శాఖల ఆధ్వర్యంలో సంయుక్త దాడులు నిర్వహించి కట్టడి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ ఇంఛార్జ్ కొండమీది నర్సింహరావు, సుబ్బుగౌడ్, మంద రవి, జిలకర రామస్వామి, మెరుగు మట్టపల్లి, వీరాంజనేయులు పాల్గొన్నారు.

## యాదవ యుద్ధభేరి పోస్టర్‌ను ఆవిష్కరించిన యాదవ సంఘం నాయకులు



**జాజిరెడ్డిగూడెం, ఆగస్టు22(మనం న్యూస్):** ఈనెల25న ఛలో హైదరాబాద్ యాదవ యుద్ధబేరి పోస్టర్లను జాజిరెడ్డిగూడెంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అన్ని పార్టీలు యాదవులకు 22 ఎమ్మెల్యే సీట్లు ఇవ్వాలన్నారు. జనభాలో 18శాతం ఉన్న యాదవులకు జనాభా ప్రాతిపదికన 22 ఎమ్మెల్యే 3లోక్‌సభ, 2రాజ్యసభ, 7ఎమ్మెల్సీ సీట్లు అన్ని పార్టీలు ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో పులిచెర్ల శ్రీరాములు, ఉపసర్పంచ్ వల్లాల రమేష్, ఎల్లంల కొమురెల్లి, చిన్నబయన్న, నరేష్, లింగమల్లు, మధుకర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎన్ఎంఎస్ మెటిరియల్ పంపిణీ



**హుజూర్‌నగర్,ఆగస్టు22,మనంన్యూస్:** పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మంగళవారం పల్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్ఎంఎస్ పరీక్షకు సబంధించిన స్టడీ మెటిరీయల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విద్యుత్ డీఈ వెంకటకృష్ణ హజరై మాట్లాడుతూ.... విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలు సాధించాలన్నారు. పోటీ పరీక్షలకు హజరవుతున్న విద్యార్థులకు పల్‌ఫౌండేషన్ ద్వారా ఉచితంగా మెటిరీయల్ అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పల్‌రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ రాంరెడ్డి, డైరెక్టర్ నర్సింహరెడ్డి, ఉపాధ్యాయులు మామిడ్ల శ్రీనివాస్‌రెడ్డి, టీ, టీ. శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఆర్. శ్రీనివాస్, మాతంగి ప్రభాకర్‌రావు, రజిత, శౌరిరెడ్డి, షబానా, ఉస్మాన్, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ స్థలం ఆర్టీసిదే



**తిరుమలగిరి ఆగస్టు 22 మనం న్యూస్:** మున్సిపల్ కార్యాలయ భవనం నిర్మాణం చేస్తున్న స్థలం ఆర్టీసికి కేటాయించిందని దానిలో ఎలాంటి కట్టడాలు నిర్మించవద్దని ఉమ్మడి జిల్లా ఆర్‌ఎమ్ శ్రీదేవి అన్నారు. మంగళవారం పట్టణంలోని వినాయకుని దేవాయలం ఎదురుగా ఉన్న స్థలంలో మున్సిపల్ భవనం నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ భవనం నిర్మాణానికి ఐటి పుర శాఖ మంత్రి కేటిఆర్ శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే... ఆ స్థలం వద్దకు వచ్చిన వీరు ఈ స్థలం ఆర్టీసికి కేటాయించిందని దీనిపై న్యాయస్థానంలో కేసు నడుస్తుందని అభ్యంతరం తెలిపారు. ఆమె వెంట డిప్యూటి ఆర్‌ఎమ్ మాదవి, మేనేజర్ శ్రీనివాస్, సురేందర్, తదితరులు పాల్గోన్నారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని కలిసిన దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్



**పెద్ద అడిశర్లపల్లి ఆగష్టు22(మనం న్యూస్):** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో దేవరకొండ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కేసీఅర్ ని ప్రగతి భవన్ లో దేవరకొండ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ కలిసి పుష్పగుచ్చం ఇచ్చి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా,పార్టీ ప్రతిష్ఠను కాపాడేలా దేవరకొండ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో,సిఎం కేసీఆర్ గారి ఆశీస్సులతో గులాబీ జెండా ఎగురవేస్తామని ఆయన తెలిపారు.ఆయన వెంట మంత్రి జగదీశ్వర్ రెడ్డి కూడా ఉన్నారు.

## కోదాడ నియోజకవర్గం అభివృద్ధి సాధ్యం



**నడిగూడెం, ఆగస్టు22(మనం న్యూస్):** కోదాడ నియోజకవర్గం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌తోనే సాధ్యమని సింగిల్ విండో ఛైర్మన్ పుట్టా రమేష్ అన్నారు. మంగళవారం రెండవసారి కోదాడ నియోజక వర్గ శాసనసభ్యులుగా పోటీ చేయబోయే మల్లయ్యయాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. బీసీ బిడ్డగా నియోజకవర్గంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి అందరికి అందుబాటులో ఉండి కోదాడని అభివృద్ధి పథంలో నడుపుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో మల్లయ్య గెలుపు నల్లేర మీద నడకేనని దీమా వ్యక్తం చేశారు. పలువురు టీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రిని కలసిన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



**సంస్దాన్ నారాయణపురం,ఆగస్టు 22,మనం న్యూస్ :** అసెంబ్లీ ఎన్నికల టికెట్లను ముఖ్యమంత్రి కేసిఆర్ సోమవారం ప్రకటించారు. ప్రకటించిన అభ్యర్దుల లీస్టులో మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పేరు వుండడంతో హర్షం వ్యక్తం చేస్తు మంగళవారం కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తన కుమారుడు శ్రీనివాస్‌రెడ్డిలు మంత్రి జగదీష్‌రెడ్డి కి సన్మానం చేశారు. మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్ధిగా ప్రకటించేందుకు సహకరించిన మంత్రి జగదీశ్వర్‌రెడ్డికి ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు.

## ఘనంగా మోత్కూర్ సోమయ్యశాస్త్రి సంతాప సభ



**జాజిరెడ్డిగూడెం, ఆగస్టు22(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో మంగళవారం సోమయ్య శాస్త్రి సంతాప సభను ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన చిత్రపటానికి పూలవమాల వేసి నివాళులర్పించారు. గ్రామంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఆనంతరం ఆయన పురోహితుడుగా గ్రామానికి చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు, పురోహితులు, యువకులు పాల్గొన్నారు.